




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 17 జూన్ 2025


# రైతు నేస్తంతో రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం

✦ ౪ రోజులలో రైతుభరోసా ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ

: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి








సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్లోని రాజేంద్రనగర్లో గల ప్రొ|| జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు.


మిగతా 5లో


## రైతునేస్తం సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**పాపన్నపేట మేజర్ న్యూస్:** రైతులకు మరింత చేరువగా ఉన్నతమైన పరిజ్ఞానంతో సేవలందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్ పల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం అయ్యే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించి అధిక దిగుబడులను సాధించే దిశగా రైతులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, ఉద్యానవన శాఖాధికారి ప్రతాప్ సింగ్, మండల వ్యవసాయ అధికారి



నాగమాధురి, విస్తరణ అధికారులు అభిలాష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంతప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, మాజీ ఎంపిటిసిలు రమేష్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## సమస్యలపై వెంటనే స్పందించాలి

: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

- తన వద్దకు వచ్చే ప్రతి ఫైల్ కు పూర్తి వివరాలు జత చేయాలి
- త్వరలో శాఖల వారిగా సమీక్ష
- ఏవైనా సమస్యలు తలెత్తుతే వెంటనే సమాచారం ఇవ్వాలి
- ఫోన్ లో ఎప్పుడు అందుబాటులో ఉంటాను
- శాఖల వారి సమీక్షకు అధికారులు పూర్తి తాజా సమాచారంతో నివేదికల సిద్ధం చేయాలి




మిగతా 4లో


## సంగారెడ్డి ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణలో భారీ స్కామ్...?

- నాలా కాల్వపై నిర్మాణాలకు అనుమతి ఎలా?
- ప్రజల్లో ఆగ్రహం - కలెక్టర్ దృష్టి సారించాలి


మిగతా 8లో




# అందరి చూపు ఎంపీపీ పదవి పైనే

కొండాపూర్ మేజర్ న్యూస్: త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో కొండాపూర్ మండలంలోని ప్రధాన పార్టీల నాయకులు స్థానిక సంస్థల ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. మండల పరిధిలో 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలు ఈసారి ఎలాగైనా ఎంపీపీ పీఠం కైవసం చేసుకోవాలని హార్దిక సామాజిక రాజకీయ పలుకుబడి ఉన్న నాయకులను పోటీకి సిద్ధం చేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఏ విధంగా వస్తే వాటికి అనుగుణంగా నాయకులను తయారు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి అనంతసాగర్ ఎంపీటీసీ పోటీకి సీనియర్ నాయకులు గురు రాజ్. అనిల్. మారేపల్లి నుండి పట్లోళ్ల మనోజ్ రెడ్డి. కొండాపూర్ నుండి నర్సింహారెడ్డి. ప్రభుదాస్. తొగర్ పల్లి నుండి శ్రీధర్ రెడ్డి. సునీల్ . ప్రభాకంమల్కాపూర్ నుండి అనిల్. కుమార్. మల్లేపల్లి నరసింహారెడ్డి. జగదీష్. గొల్లపల్లి రామకృష్ణారెడ్డి. మునిదేవుని పల్లి మల్లారెడ్డి. గంగారం నర్సింలు. రవి. హరిదాస్ పూర్ నర్సింలు. కిషన్ నాయక్. తేర్ పోల్ రాజు . బి ఆర్ ఎస్ నుండి అనంతసాగర్ రఘునాథ్ రెడ్డి. మారేపల్లి ప్రభు. కొండాపూర్ రుక్మొద్దీన్. సత్యానందం. తొగర్ పల్లి సంతోష్ రెడ్డి. రవి. మల్కాపూర్ శ్రీధర్ రెడ్డి. అనిల్. దేవేందర్. పవన్. మల్లేపల్లి అనంత్ రెడ్డి. విటల్. రాందాస్. గొల్లపల్లి నగేష్. గోవర్ధన్ రెడ్డి. మునిదేవులపల్లి మనోహర్ రెడ్డి. రామచందర్. మల్లేశం. నర్సింలు. గోపాల్ రెడ్డి. గంగారం వినోద్ నాయక్. అంజిరెడ్డి. శేఖర్. హరిదాస్ పూర్ షఫీ. అర్జున్. తేర్ పోల్. మోహన్. శేఖర్. మల్లేశం. పోటీకి సిద్ధంగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఎంపీపీ ఈ రిజర్వేషన్ వస్తే దానికి అనుగుణంగానే నాయకులు పోటీకి సిద్ధమవుతున్నట్లు సమాచారం.

అందరి చూపు ఎంపీపీ పదవి పైనే ఉండడంతో అధ్యక్ష అనిపించుకోవాలని ఆకాంక్షతో చాలామంది నాయకులు పోటీకి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏ స్థానం ఏ రిజర్వేషన్ వస్తుందో ఎవరు పోటీకి నిలుచుంటారో పార్టీలు ఎవరికి టికెట్లు ఇస్తాయో అన్న ఉత్కంఠ నాయకుల్లో నెలకొంది. అన్ని పార్టీల నాయకులు తమ అధిష్టానాలు ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేస్తామంటూ. ఎవరికి ఈ పదవి ఇచ్చిన అధిష్టాన నిర్ణయాన్ని శిరసా వహిస్తామని చెప్పుకోవడం కొసమెరుపు.

# సమిష్టి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

**: పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**-శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన**



జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధుల సహకారంతో 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదరపు తరగతి గదుల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ సంస్థల సిఎస్ఆర్ నిధుల సహకారంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాలల భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం. శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో రెండు అదరపు అంతస్తుల నిర్మాణానికి న్యూ ల్యాండ్ పరిశ్రమ కోటి రూపాయలు అందించేందుకు అంగీకరించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి.రెడ్డి, రాజు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

**: హుస్నాబాద్ ఆర్డీవో వాసం రామ్మూర్తి**



మద్దూర్/మేజర్ న్యూస్ : భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు హుస్నాబాద్ ఆర్డిఓ వాసం రామ్మూర్తి అన్నారు. సోమవారం మద్దూరు దూళ్మిట్ట మండలాలలోని వంగపల్లి జాలపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు దోహదపడతాయన్నారు. రెవెన్యూ సదస్సులో ప్రధానంగా సాదా బై నామాలు, మిస్సింగ్ సర్వే నంబర్ల పై రైతులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నట్లు వారు తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన అనంతరం రైతులకు న్యాయం చేయనున్నట్లు తెలిపారు. అసైన్డ్ భూముల పట్టాల బదలాయింపు పై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు వారు తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబ్దుల్ గఫూర్ రహీం, సింహాచలం మధుసూదన్, ఆర్ఐ రమేష్, అన్వర్, రవీందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా ప్లాట్లు కబ్జా కాకుండా న్యాయం చేయండి

**- కొల్లూరు సీఐని కలిసిన లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**

**: కొల్లూరు సీఐకి వినతిపత్రం అందజేత**

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : తమ ప్లాట్లు కబ్జాలకు గురవుతున్నాయని, తమకు న్యాయం చేయాలని ప్లాట్ల యజమానులు కొల్లూరు పోలీసులను ఆశ్రయించారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ ప్లాట్లను బడా బిల్డర్లు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని సోమవారం కొల్లూరు సీఐ రవీందర్ ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... గత సంవత్సరం లోకాయుక్తలో ఆ ప్లాట్ లు మాకే సొంతమని తీర్పు వచ్చిందని అన్నారు. కానీ తమ భూముల్లోకి వెళ్తుంటే కొందరు బడా బిల్డర్లు తమను అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది దగ్గర నుండి భూములను స్వాధీనం చేసుకొని, మిగిలిన నాలుగైదు వందల మంది భూములను కూడా స్వాధీనం చేసుకునేందుకు కబ్జాదారులు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. ఈ విషయంపై కొల్లూరు పోలీస్ స్టేషన్ లో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోనియేషన్ ఆధ్వర్యంలో సీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 1984లో ఆ భూమిని 1400 మంది బాధితులం కొనుగోలు చేశామని చెప్పారు. కానీ 2003లో ఆ భూమిని రెండవ డాక్యుమెంట్ చేసి తమను ఆ భూమిలోకి అడుగుపెట్టనివ్వకుండా కొందరు బడా బిల్డర్లు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనిపై తమకు అన్ని శాఖల అధికారులు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సత్తయ్య, గిరిజారాణి, భారతి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పుల్కల్ మండల కేంద్రం ఎస్సీ వసతి గృహం

**నూతన వార్డెన్ గా జె. దస్తయ్య బాధ్యతలు స్వీకరించారు**



పుల్ కల్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వసతి గృహం వార్డెన్ గా పనిచేసిన మాణయ్య హత్నూర మండలంలోని తుర్కల ఖానాపూర్ హాస్టల్ కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వార్డెన్ దస్తయ్య మాట్లాడుతూ...వసతి గృహంలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 3వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వసతి గృహంలో 4 జతల దుస్తులు, బెడ్ షీట్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్, నెలవారి సబ్బుల బిల్లు, స్వెటర్లు, స్కూల్ బ్యాగులు, స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్, మంకీ క్యాప్, సాక్సులు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు కాస్మొటిక్ బిల్లు 175 రూపాయలు మరియు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు కాస్మొటిక్ బిల్లు 275 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ట్యూషన్ చెప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సంయోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఓబీసీ జాబితాలోకి చేర్చాలని

**ఎంపీని కలిసిన వీరశైవ లింగాయత్ నాయకులు**

**- సానుకూల స్పందన ఇచ్చిన డీకే అరుణ**



సదాశివపేట:మేజర్ న్యూస్ : మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణను మర్యాదపూర్వకంగా కలిసిన వీరశైవ లింగాయత్ సమాజ నాయకులు, తమ సముదాయాన్ని ఓబీసీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని వినతి చేశారు. ఈ సందర్భంగా సమాజ అధ్యక్షుడు గాంధిగా రాజు, కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వొకేట్ తదితరులు డీకే అరుణకు వినతి పత్రం అందజేశారు.వీరశైవ లింగాయతులు విద్య, ఉపాధి అవకాశాల్లో వెనుకబడ్డారని, సామాజిక న్యాయం కరువైందని వివరించారు. ఈ నేపథ్యంలో ఓబీసీ జాబితాలో చేర్చడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ విషయంపై ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించారని, కేంద్ర స్థాయిలో ఈ అంశాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. సామాజిక న్యాయం కోసం చేస్తున్న ఈ వినతిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నదే వీరశైవ లింగాయతుల ఆకాంక్ష.

## రైతు వేదికలలో వీసీల ప్రారంభం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రంతో పాటు రామోజిపల్లిలో సోమవారం రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ఆయా రైతువేదికలలో వీసీలను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అనంతరం రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, పంటల సాగుపై సూచనలందించారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణ, ఏఈఓలు వినీత్, అఖిల్, మమత, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# టిప్పర్ టక్కారా.... బైకర్ దుర్మరణం!

**- చక్రాల కింద నలిగిన ప్రాణం - రోడ్డు ప్రమాదం విషాదాంతం - రోజు రక్తసిక్తం చేస్తున్న టిప్పర్లు**
**- ఎవరిది బాధ్యత? - టిప్పర్ల వేగానికి బలైపోతున్న అమాయకులు - నిఘా పెంచాలి అని ప్రయాణికుల వేడుక**
**- ఓవర్ లోడ్లతో టిప్పర్ల ప్రయాణం**



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పటేల్ కూడా టూ కిష్టారెడ్డిపేట్ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.బైకును – ఢీకొట్టిన టిప్పర్, బైక్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి, నుజ్జు నుజ్జైన బైకు, స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,కేసు నమోదు చేసి డ్రైవర్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం కు –పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు, స్థానికుల వివరణ కోరగా... వేగాన్ని అదుపులో పెట్టని తిప్పర్లే ప్రధాన ప్రమాద కారకులు, టిప్పర్లు అధిక వేగంతో వచ్చి ఆపలేని స్థితిలో ఉంటాయి, కాబట్టి రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నవి,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, లేదా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల, ఈ ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

కఠిన శిక్షలు లేకపోవడం వల్ల, మితిమీరీ ఓవర్ లోడ్లతో, టిప్పర్లను నడుపుతున్న దృశ్యం,ఇప్పటికైనా పోలీసులు, ఆర్టీవో అధికారులు పట్టించుకోని, ఓవర్ లోడ్లతో, అతివేగంతో నడుపుతున్న టిప్పర్లపై దృష్టి పెట్టాలని స్థానికులు, వాహనదారులు వేడుకుంటున్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం డివిజన్ అశోక్ నగర్ మరియు జ్యోతి నగర్ మధ్యలో మొన్న వేసిన ఓపెన్ డ్రైన్ వద్ద మరియు మిగిలి ఉన్న రెండు చిన్న రోడ్ ల సుమారు 35.00 లక్షలతో సీసీ రోడ్ పనుల శంకుస్థాపన చేసి పనులను స్థానిక అశోక్ నగర్,జ్యోతి నగర్ వాసులతో,ఇంజనీరింగ్ డిఈ నరేందర్,ఏఈ దివ్య తో కలిసి ప్రారంభించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే గతంలో బస్తీ దర్శన్లో అశోక్ నగర్ కాలనీ మస్జిద్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉంది అని తెలుసుకుని నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు చేయించి త్వరలోనే పైప్ లైన్ పనుల నిమిత్తం శంకుస్థాపన చెయ్యనున్నము అని కార్పొరేటర్ తెలిపారు.వారితో కాలనీ అధ్యక్షులు శేష రెడ్డి,కలీమ్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్,పవన్,పాండు రంగ చారి,సంభాశివ రావు,వసంత్ రెడ్డి,నర్సింహ చారి,శంకర్,మల్లయ్య,నిషాద్ తదితరులు.



# అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు..

**-విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం -సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది**
**-అవసరం మేరకు మాత్రమే సెల్ ఫోన్ ఉపయోగించాలి : అక్బర్ పేట భూంపల్లి ఎస్ ఐ హరీష్**



దుబ్బాక/అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు నూతన చట్టాల గురించి అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని ఎస్ ఐ హరీష్ అన్నారు.సోమవారం రోజున అక్బర్ పేట భూ%శీ%పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని తెలిపారు. సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దన్నారు.విద్యార్థి దశ చాలా కీలక మని కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్ ఏఎస్ఐ మహిళా కానిస్టేబుల్ మమత శిరీష కానిస్టేబుళ్లు ప్రవీణ్ లక్ష్మీనారాయణ స్కూల్ హెడ్మాస్టర్ రాజేందర్ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల్లో మట్టి నిల్వలు...

**- పవిత్ర భూములు మట్టి గోదాములుగా..**
**- ధర్మం అపహాస్యం...**
**- ఆలయ పార్కింగ్ తీవ్ర ఇబ్బందులు...**
**- దేవస్థాన పాలక మండలి కలెక్టర్కు ఫిర్యాదు..**



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ భూముల్లో, కొంతకాలంగా కొందరు వ్యాపారులు, ప్రైవేట్ దందా జోరుగా కొనసాగిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి మట్టిని తెచ్చి ఆలయ భూముల్లో డంపు చేసుకుంటున్నారు. ఆలయ భూముల్లో మట్టి నిల్వ కేంద్రం గా ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క టిప్పర్ ద్వారా మట్టిని అమ్ముకుంటున్నా వైనం, సుమారుగా ఆలయ భూమి ఐదు నుండి ఆరు ఎకరాల, భూమిని కేవలం మట్టి డంపింగ్ కు వాడుకుంటున్నారని సోమవారం జిల్లా కలెక్టర్కు ,దేవస్థాన పాలక మండలి ఫిర్యాదు చేశారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... పుణ్యస్థలాలు మట్టి నిల్వల కోసం వినియోగించడం,ఆధ్యాత్మికతను దెబ్బతీసే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆలయ భూముల్లో నుండీ ,మట్టి నిలువ డంపును తరలించాలి అంటూ, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశాం అని అన్నారు.తక్షణమే స్పందించిన కలెక్టర్ ఆర్ డి ఓ కు చెప్పడంతో వెంటనే ఆర్డీవో అమీన్ పూర్ మండల తాసిల్దార్ కు విషయం తెలియజేశారు,తక్షణమే అక్కడున్న మట్టి నిల్వ కేంద్రాన్ని అక్కడి నుంచి తరలిస్తామని అధికారులు తెలపడంతో, ఆలయ పాలక మండలి మీడియాకు ఈ విషయాన్ని తెలిపారు.

# పుల్కల్ మండల పరిధిలో మూడు గ్రామాల్లో వ్యవసాయ వీడియో కాన్ఫరెన్స్ లు ప్రారంభం

**- రైతుల మేలుకోసమే వ్యవసాయ వీడియో కాన్ఫరెన్స్ లు ప్రారంభం**
**: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారెడ్డి**





పుల్కల్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో రైతు వేదిక యందు వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, మండల ఏ ఓ .చైతన్య , పుల్కల్ ఏ ఈ ఓ . కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారెడ్డి మాట్లాడుతూ రైతుల మేలు కోసం రైతులక ఏ ఇబ్బంది కలగకుండా రైతులకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ మొత్తంలో ప్రతి మండలంలో మూడు గ్రామాల్లో వ్యవసాయ వీడియో న్ఫరెన్స్ రైతుల మేలు కోసం ప్రారంభించడం జరిగింది. సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, గోవర్ధన్, బోయిని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ లింగం, సింగూరు మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, దత్తు, బాలయ్య, వివిధ గ్రామాల రైతుల పాల్గొన్నారు.

# సమస్యలపై వెంటనే స్పందించాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

● తన వద్దకు వచ్చే ప్రతి ఫైల్ కు పూర్తి వివరాలు జత చేయాలి ● త్వరలో శాఖల వారిగా సమీక్ష
● ఏవైనా సమస్యలు తలెత్తుతే వెంటనే సమాచారం ఇవ్వాలి ● ఫోన్ లో ఎప్పుడు అందుబాటులో ఉంటాను
● శాఖల వారి సమీక్షకు అధికారులు పూర్తి తాజా సమాచారంతో నివేదికల సిద్ధం చేయాలి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించి జిల్లాలో కలిస్తే సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరంమొట్టమొదటిసారిగా జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి తన వద్దకు పంపి ఫైల్స్ కు పూర్తి సమాచారంను జత చేసి ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న ఫైల్స్ ను పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలో తలెత్తి సమస్యలకు గురించి ఆయా శాఖల అధికారులు వెంటనే తనకు నేరుగా సమాచారం ఫోన్ ద్వారా గాని వాట్సాప్ కాల్ ద్వారా గాని ఇవ్వాలన్నారు.ఆయా శాఖలలో పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని ఈ కలెక్టర్ సూచించారు. త్వరలో వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షకు అధికారులు పూర్తి సమాచారంతో నివేదికలు తయారు చేయాలని సూచించారు. నివేదికలలో తాజా సమాచారం కూడా అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు జిల్లాలో పర్యటనలకు వెళ్ళినప్పుడు ఆయా ప్రాంతాలకు సంబంధించిన పూర్తి సమాచారం వెంట అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులు స్పందించాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఫైలు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లుచంద్రశేఖర్ , మాధురి, పద్మజరాణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు తోడుగా రాష్ట్ర ప్రజలు...




గుమ్మడిదల మేజర్ న్యూస్: ఫార్ములా కేసు విచారణలో భాగంగా కల్వకుంట్ల తారక రామారావు - కేటీఆర్ ను సోమవారం ఏసీబీ అధికారులు విచారించనున్న, నేపథ్యంలో ఆయన-కు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నేతలు తెలంగాణ భవన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... నిందలు నిరాదమైనవి,అవి కేవలం ప్రజల్లో తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. మోసాని కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు, పాల్పడుతున్న కాంగ్రెస్ పతనం అతి త్వరలోనే ప్రారంభమైతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోలన్ బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, వాసుదేవ రెడ్డి, సత్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో రైతు నేస్తం కార్యక్రమం



కొల్చారం మేజర్ న్యూస్: రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా ముఖాముఖి ప్రోగ్రాంలో పోతంశెట్టిపల్లి క్లస్టర్ రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ వీసీ సెంటర్ ప్రారంభించి మొట్టమొదటిసారిగా రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ రాజేంద్రనగర్ వావ్యసాయ యూనివర్సిటీ నుంచి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారం వీక్షించి రైతు భరోసా నిధులకు ప్రారంభించిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సాచార మంత్రివర్గ సభ్యులు పాల్గొన్నారు

యావత్ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగగారి మల్లేశం గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ తాజా మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు రాంపూర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ కాశం మోహన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి కుమార్ గౌడ్ లక్ష్మయ్య గడ్డమీద శ్రీను గడ్డమీద మహేష్ కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ పెద్ది



శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల యాదగిరి తోష నవీన్ అక్కం శ్యం.యాదగిరి నరసింలు. ఏఈఓ నిరిష పెద్ద ఎత్తున రైతు నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ శ్రీనివాసరావు ఈరోజు పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ కు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఎస్పీ పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతంగా పూర్తి చేయాలని ఆదేశం జారీ చేశారు. రోడ్ యాక్సిడెంట్లు నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మోటార్ వెహికల్ యాక్ట్ ఉల్లంఘనలను ప్రతిరోజు నమోదు చేయాలని చెప్పారు. దొంగతనాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని సూచించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య



కొండాపూర్: కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు నేస్తం వీడియో కన్ఫరన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య, టిజిఐఐసి నిర్మల జగ్గారెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్ష కాలానికి సంబంధించిన రైతు భరోసా, పెట్టుబడి సాయం దృశ్య రైతులతో అన్ని రైతు వేదికలా ద్వారా జిల్లా, మండల అధికారులతో ముఖ్య మంత్రి మాట్లాడారు. అనంతరం కలెక్టర్ తొగరపల్లిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యత విషయంలో కట్టడం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో వేగవంతం పెంచాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, హౌసింగ్ డిఈ మాధవరెడ్డి, తాసిల్దార్ అశోక్, డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం, ఆర్ఐ రాజు, ఏవో గణేష్, సీఐ వెంకటేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి దందాకు అడ్డాగా పెద్దవాగు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని పలు వాగులు అక్రమ మట్టి దందాకు అడ్డాలుగా మారుతున్నాయి. మండలంలోని మాదారం గ్రామ శివారులో గల పెద్దవాగులో గత కొద్ది రోజులుగా అక్రమంగా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు విస్మరిస్తూ యదేచ్చగా వాగులోని సహజ వనరులైన మట్టిని తోడేస్తున్నారని వాపోతున్నారు. అక్రమ మట్టి దందాపై రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు స్పందించి మట్టి దందాను అడ్డుకోవాలని కోరుతున్నారు. దాదాపు వాగులోని మట్టిని పెద్ద ఎత్తున తరలించారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అధికారులకు లంచం ఇవ్వొద్దు -తాసిల్దార్ జ్ఞప్తి

**: సంగారెడ్డి జిల్లా కంది మండలంలో రైతులకు సూచన**

కంది మేజర్ న్యూస్.



కంది మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఏ పనికైనా డబ్బులు అడిగితే ఎవరికైనా లంచం ఇవ్వవద్దని కంది ఎమ్మార్వో రవికుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు ఉచితంగా అందించాల్సిన అధికారులు, సిబ్బంది ప్రజల వద్ద డబ్బులు కోరడం అనైతికమని పేర్కొన్నారు.

భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకునే రైతులు, ఇతర వ్యక్తులు ముందుగానే స్లాట్ బుక్ చేసుకున్న టైం కి రావాలని సూచించారు. “స్లాట్ టైంకు ఆలస్యంగా వచ్చే పక్షంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించలేము. అప్పుడు కొత్తగా స్లాట్ తీసుకోవాల్సి వస్తుంది,” అని ఎమ్మార్వో తెలిపారు.

ప్రజలు తమ హక్కులను తెలుసుకోవాలని, ఏ విధమైన నెగెటివ్ ఒత్తిడికి లోనవకుండా నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి లంచం అడిగిన అంశాన్ని తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రభుత్వం అందించే సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని, లంచాలకు స్థానం ఉండదని మండల అధికారుల తీరు స్పష్టం చేస్తోంది.కంది మండల ప్రజలు ఈ సూచనలను గమనించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల విజ్ఞప్తి.

# రైతు నేస్తంతో రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం
## : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**(మొదటి పేజి తరువాయి )**ఈ క్రమంలో జిల్లాలోని కొండాపూర్ మండలం కేంద్రం లోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1 వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసంధానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు.రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, నిరుపేద రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు. 18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని, పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడు-స్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే



విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామగ్రామన నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కులగణన, ఎస్.సి. వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, రాష్ట్రంలో 'దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం ద్వారా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లి ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, కొండాపూర్ తహశిల్దార్ అశోక్, ఆత్మ చైర్మన్ ప్రభు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారి అధికారులు,ఆదర్శ రైతులు,సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన
## అనంత కిషన్‌కు అభినందనలు వెల్లువ
### ✦ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి రాజనర్సింహను కలిసిన అనంత కిషన్

సంగారెడ్డి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా తాజాగా నియమితులైన తోపాజీ అనంత కిషన్ సోమవారం నాడు హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కోనేటి రాజనర్సింహలను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి శాలువా కప్పి సత్కారం చేశారు.



ఈ సందర్భంగా అనంత కిషన్ మాట్లాడుతూ, "పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. గతంలోనూ పార్టీ బలోపేతానికి సేవలందించాను. ఇప్పుడు మరింతగా కృషి చేస్తాను" అని పేర్కొన్నారు.అంతేకాదు, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తాను శ్రమిస్తానని చెప్పారు.
ఈ సందర్భంగా అనంత కిషన్ జహీరాబాద్ ఎంపీ సురేష్



షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలను కూడా కలిసి శాలువా కప్పి ఆశీస్సులు పొందారు. వారు అనంత కిషన్‌ను హర్షాతిరేకాలతో అభినందిస్తూ,"ఈ అవకాశం పార్టీ ఇచ్చిన గౌరవం. దాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి పని చేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంత కిషన్‌తో పాటు సుధాకర్, గంగేరి శ్రీహరి పాల్గొన్నారు. పార్టీ కోసం శ్రమించే నిస్వార్థ కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తోందని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు.
కాంగ్రెస్ పునరుజ్జీవనంలో భాగంగా మరింత క్రియాశీలంగా వ్యవహరించనున్నట్లు అనంత కిషన్ సంకల్పబద్ధంగా తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ ల ద్వారా పేదలకు చేయూత..
## -ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



బెజ్జంకి,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)ద్వారా పేదలకు ఆర్థికంగా చేయూతనందిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం అయన మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలాంటిదని.దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని 31 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.7,49,500లక్షల రూపాయలు మంజూరైనట్లు అయన తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ వైఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,మాజీ మండలాధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్,భైర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ ఆవిష్కరణ
## : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి జిల్లా ఐసీసీ సమావేశ మందిరంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సా.ప్రా.సంస్థ), హైదరాబాద్ వారు హకీంపేట / ఆర్.ఎస్.ఎస్, కరీంనగర్ / ఆర్.ఎస్.ఎస్ మరియు ఆదిలాబాద్‌లో ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు బాలబాలికల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు.హకీంపేట బాలురకు 20, బాలికలకు 20, కరీంనగర్: బాలురకు 20, బాలికలకు 20,ఆదిలాబాద్: బాలురకు 20, బాలికలకు 20 ,మొత్తం సీట్లు 120 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు . మండల స్థాయి ఎంపికలు 16 జూన్ నుండి 19 జూన్ 2025 వరకు ఎంపికల షెడ్యూల్ జరుగుతాయని పేర్కొన్నారు . జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 25 , 26 తేదీలలో ఉదయం 9:00 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డి లో ప్రారంభం అవుతాయని తెలిపారు. అర్హతలు 4వ తరగతి ప్రవేశానికి 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు. రాష్ట్ర స్థాయి ఎంపికలు: జిల్లాలో ఎంపికైన 20 బాలురు, 20 బాలికలు హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో జూలై 3 మరియు 4, 2025న పాల్గొంటారు. వెంట తీసుకురావలసిన పత్రాలు:1. పుట్టిన తేది మరియు చదువుతున్న పాఠశాల నుండి సర్టిఫికెట్ 2.4వ తరగతి బోనఫైడ్ 3. ఆధార్ కార్డ్ 4. పాస్ పోర్ట్ సైజు 5 ఫొటోలు 5. 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ 6. కమ్యూనిటీ సర్టిఫికెట్.ఎంపిక విధానం: వైద్య పరీక్షలు అనంతరం, క్రింది 9 శారీరక



సామర్థ్య పరీక్షలలో విద్యార్థులను ఎంపిక చేస్తారు: ఎత్తు,బరువు 30 మీ. ఫ్లయింగ్ స్టార్ట్ పరుగులు ,స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ త్రో వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 6%ఇ%10 మీటర్ల షటిల్ రన్. ఆన్లైన్ రిజిస్ట్రేషన్: 07-06-2025 నుండి ఆన్లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుంది. విద్యార్థులు తమ మొబైల్ ద్వారా tgss.telangana.gov.in వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు ఇతర సమాచారం కొరకు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ కార్యాలయం, సంగారెడ్డి , ఫోన్ నెం.: 7981798957 ను సంప్రదించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి ఖాసిం బేగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మందాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కొలతలు చూపెట్టి ముగ్గు వేసిన అధికారులు

*- ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగతిన ఇండ్లు పూర్తి చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ ముదిరాజ్ రాజు ముదిరాజ్*



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మందాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇందూర్ స్వప్న, బి, అనుషమ్మకు ముగ్గు వేసి కొలతలు ఇచ్చి లబ్దిదారులకు సూచనలు చేసిన అధికారులు గ్రామ కాంగ్రెస్ నాయకులు అనిల్ ముదిరాజ్, రాజు, ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు రుణమాపీ రాజీవ్ యువవికాస్ ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని అనిల్ ముదిరాజ్ రాజు ముదిరాజ్ తెలిపారు ఈయొక్క కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సుజాత, అనిల్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, రాజేందర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు సింగితం, ఇటికేపల్లి, గ్రామాలలో సోమవారం నాడు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, తమసిల్దార్ ఆశాజ్యోతి డిప్యూటీ తాహసిల్దార్ విజయ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడే ముఖాముఖి కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు ఆయా గ్రామాల రైతు వేదిక లలో నిర్వహించిన కార్యక్రమాలలో ఎంపీడీవో షరీఫ్, ఏవో సారిక, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ప్రభాకర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్,నాయకులు జి విట్టల్,ఒగ్గు శ్రీనివాస్, నల్లోల ఆగమయ్య, బాబు కుమార్, సత్యనారాయణ, బాసిత్ పటేల్ హనుమన్న పాటిల్, ఏఈవోలు శివకుమార్, నవీన్,మమత,దీపిక, భావన, నిఖిల్, రమేష్, కల్పన, పలు గ్రామాల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల ప్రణాళిక పనులు పరిశీలించిన ప్రత్యేక అధికారి రాజేష్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన ప్రణాళిక కార్యక్రమాలను ఏఓ స్పెషల్ ఆఫీసర్ రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సమీపంలోని రోడ్డు పక్కన ఏర్పాటు చేస్తున్న చెట్ల తొట్టిలను పరిశీలించారు. అనంతరం బతుకమ్మ ఘాటు వద్ద అమృత్ 2.0 మహిళ ట్రీ ప్లాంటేషన్, మల్లన్న బస్తీలోని ఓపెన్ నాలా శుభ్రత పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రణాళిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. మధుసూదన్ రెడ్డి, మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ వో నర్సింలు, ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం

**- ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కారం**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు భవిత యాజమాన్యం అధ్యాపకుల తరఫున సాధారంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సోమవారం వెలువడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ప్రథమ సంవత్సర విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీసీ లో వరుణ్ కుమార్ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు పట్టణ మొదటి ర్యాంక్ 466/470, బైపీసీ లో జువేరియా ఆఫ్రిన్ పట్టణ మొదటి ర్యాంక్ 432/440, సీఈసీ లో బి.వర్ష 488/500 రాష్ట్రస్థాయి ఆరో ర్యాంక్ పట్టణ రెండో ర్యాంక్, అంతేకాకుండా 30 మంది విద్యార్థులకు 400కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ భవిత పై నమ్మకంతో కళాశాలలో ప్రవేశం పొందేలా చేసిన భవితా ప్రథమ సంవత్సరం పోషక మహాశయులకు కళాశాల తరపున




కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇంటర్నెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు.

# చౌటకూర్ మండల రైతు వేదికలలో 3వ దశ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రారంభోత్సవం

పుల్కల్ మేజర్ న్యూస్: చౌటకూర్ మండల కేంద్రంలో(సోమవారం) సాయంత్రం 4:00 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి గారిచే రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వర్చువల్ మోడ్‌లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్ గారు ఎంపిడిఓ గారు మండల వ్యవసాయ అధికారి గారు ఏఇఓ గారు మండల రైతులు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో రైతు భరోసా




నిధుల జమ చేయడం ప్రారంభించడం జరిగింది.

# ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

## : మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు




రేగోడు మేజర్ న్యూస్: ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం రేగోడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులో సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు ఎలాంటి కేసులు వస్తాయి, వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి, స్థానిక ఎస్సై పోచయ్య ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారు

## టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో సోమవారం టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పాల్గొన్నారు.. విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు వివరించారు.. విద్యార్థులు చిన్నప్పటి నుండే కావలసిన రంగాన్ని ఎంచుకోవాలని క్రీడారంగంలో మంచి భవిష్యత్తు ఉందని ఆయన పేర్కొన్నారు.. అనంతరం ఉపాధ్యాయులు తమ సమస్యలను బుక్లెట్ రూపంలో ఎమ్మెల్సీకి అందించారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ,మండల విద్యాధికారి, ఆపస్ నాయకులు బిజెపి నాయకులు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాలుదాస్ మల్లేష్ గౌడ్ , బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ తాటి విట్టల్ జమాల్పూర్ నర్సోజి మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పోచయ్య, సాయిబాబాగౌడ్ మన్నె సాయి ముదిరాజ్ , మధుసూదన్ ,పోతరాజు శరత్ ,నవీన్ పాల్గొన్నారు.

# కంది మండలంలో ఇసుక మాఫియాపై ఉక్కుపాదం

**- కృత్రిమ ఇసుక తయారీ యజమానులపై క్రిమినల్ కేసులు**



కంది మేజర్ న్యూస్ : కంది మండలంలోని బ్యా తోల్, బేగంపేట్, ఆరుట్ల, ఎడ దనూరు శివార్లలో నక్క వాగులో కృత్రిమంగా ఇసుక తయారీపై అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. నిబంధనలు ఉల్లంఘిస్తూ వాగులో ఇసుక ఉత్పత్తి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ రవికుమార్ హెచ్చరించారు. ఆదివారం నిర్వహించిన తనిఖీలలో, కృత్రిమ ఇసుక తయారీకి ఉపయోగిస్తున్న రెండు హిటాచీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భవిష్యత్తులో ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు కొనసాగితే సంబంధిత యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కట్టపరిచే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా పర్యావరణానికి, నీటి వనరులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇలాంటి చర్యలపై నియంత్రణ తీసుకొచ్చేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు.

# భూభారతి సదస్సులను వినియోగం చేసుకోండి - మెదక్ ఆర్డీఓ రమాదేవి

పాపన్నపేట, మేజర్ న్యూస్: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలుచేసింది. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి రైతులకు సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం ఆమె కొత్తపల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుకు చేరుకొని పరిశీలించారు. దరఖాస్తులను పరిశీలిస్తూ, పరిష్కారానికి అనువుగా ఉన్న సమస్యలపై సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. పిఓటి, సాదా బైనామా, అసైన్ మెంట్ భూములు వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు.సదస్సులకు రైతుల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. సదస్సులో పాపన్నపేట తహాశీల్దారు సతీష్ కుమార్, ఆర్ఐ శరత్, సిబ్బంది పాల్గొన్నారు.



# భూభారతి చట్టం కు ప్రాధాన్యతనిస్తూ... రైతుల సమస్యలు పరిష్కరించాలి

## : జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భముగా కొండాపూర్ మండలంలో ఇటీవల నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సమీక్షించారు. భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ను , రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించిన భూ సమస్యలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు భూభారతి చట్టం 2025 కు ప్రాధాన్యతనిస్తూ, వారి భూమి సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి ,తహసీల్దార్ అశోక్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడవ అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం : అంగన్వాడి టీచర్ ఇందిరా



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ లోని ఏడవ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం విద్యార్థులకు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, బడిబాట లోభాగంగా పట్టణంలోని ఏడవ అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు కార్యక్రమంలో ఏడవ అంగన్వాడి టీచర్ ఇందిరా ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం అన్న ప్రసన్న బరువు ,కొలతలు, తదితరు కార్యక్రమాలు నిర్వహించారు.

# కల్తీ రహిత జిల్లాయే లక్ష్యం..

### -టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్

### -160 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

### -ముగ్గురు నిందితుల అరెస్ట్



బెజ్జంకి,మేజర్ న్యూస్: సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు కల్తీరహిత విత్తనాల జిల్లాయే లక్ష్యంగా పనిచేస్తున్నామని టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవీందర్ అన్నారు.మండల కేంద్రంలో నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు,బెజ్జంకి పోలీసులు కలిసి నిందితున్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 4 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.సోమవారం టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఎడ్ల బండి సమీపంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కొత్తపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన దుర్గం శేఖర్ తండ్రి లింగయ్య వద్ద నుండి 4 కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని విచారించగా నిందితుడు తెలిపిన సమాచారం మేరకు మండల కేంద్రంలోని పట్టుపురుగుల కేంద్రం ఆవరణంలో నిల్వచేసిన 160 కిలోల నకిలీ పత్తి విత్తనాలతో పాటు మరో ఇద్దరు నిందితులు కడప జిల్లా మైదుకూరు గ్రామానికి చెందిన ఇనుకొల్లు వసంత రాంరెడ్డి, నంద్యాల,కొండపల్లి గ్రామానికి చెందిన కుందవరం ప్రభాకర్ లను అదుపులోకి తీసుకొని వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించినట్లు బెజ్జంకి ఎస్సై తిరుపతిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్ మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.పోలీసులు,వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.నకిలీ విత్తనాల అక్రమ రవాణా నియంత్రించేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.నకిలీ విత్తనాలు,పురుగుల మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 లేదా 8712667445,8712667446,87126677447 టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్ సూచించారు.రూరల్ సీఐ శ్రీను,టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్,జానకిరాంరెడ్డి,ఏవో సంతోష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్షలు ఖర్చుచేసి కొన్నారు...మూలకు పడేశారు

### - కొత్త ఎలక్ట్రిక్ ఆటో మూలకు,డొక్కు ఆటోనే దిక్కు

### - తూప్రాన్ మున్సిపల్ లో వాహనాల పరిస్తితి



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలో లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేస్తున్న వాహనాలు,పరికరాలు మూలకు పడుతున్నాయి. వాటి స్థానంలో పాత వాహనాలే పెద్ద దిక్కుగా మారుతున్నాయి.ఏడాదిన్నర క్రితం తూప్రాన్ మున్సిపాలిటీలో విద్యుత్ సామాగ్రిని అవసరమున్న చోటకు తరలించడానికి మున్సిపల్ అధికారులు 'హోకా' సంస్థ నుంచి సుమారు 6లక్షల రూపాయల వరకు ఖర్చు చేసి ఒక ఎలక్ట్రిక్ ఛార్జింగ్ ఆటోను కొనుగోలు చేశారు. రెండునెలల పాటు బాగానే పనిచేసిన ఆటో శక్తిని కోల్పోయింది.ఆరడుగుల దూరం కూడా వెళ్లలేకపోతోంది.కొద్దిగా ఎత్తయిన ప్రదేశముంటే ముందుకు కదలలేకపోతోంది.దాన్ని ఇద్దరుముగ్గురు కలిసి తోస్తేనే గడ్డ దాటుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి.



కరెంట్ ఆపరేటర్లు దానితో వేగలేక మున్సిపల్ ఆఫీసు సెల్లార్ కింద మూలకు పడేశారు.కొత్త ఆటో పనిచేయకపోవడంతో గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో ఉపయోగించిన పాత డొక్కు ఆటోనే పెద్ద దిక్కయింది.మున్సిపల్ పరిధిలో విద్యుత్ లైట్లను, వైర్లను మార్చాల్సిన సందర్భాల్లో విద్యుత్ ఆపరేటర్లు సామాగ్రిని,కర్ర నిచ్చెన ను డొక్కు ఆటోలోనే వేసుకొని పనికానిచ్చేస్తునారు.లక్షలు వెచ్చించి కొన్న కొత్త ఎలక్ట్రిక్ ఆటో మాత్రం మూలకు పడిపోయింది.దాన్ని రిపేరు చేయించి ఉపయోగించాలన్న ఆ లోచన చేయకుండా అధికారులు పాత డొక్కుఆటోతోనే కాలం వెల్లడిస్తున్నారు. ఈ డొక్కు ఆటో కూడా అపుడప్పుడు సత్తాయిస్తుండడంతో ఎవరికి చెప్పుకోలేక విద్యుత్ ఆపరేటర్లు అవస్థలు పడుతూ రోజులు గడుపుతున్నారు.20 లక్షలకు పైగా ఖర్చుచేసి మున్సిపల్ భవనంపైన అమర్చిన సోలార్ విద్యుత్ ప్లేట్ కూడా చాలా కాలంగా వృధాగా పడి ఉంది. మున్సిపల్ అధికారులు స్పందించి ములకుపడ్డ ఎలక్ట్రిక్ ఆటో మరమ్మతు చేయించి వాడుకలోకి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది.అలాగే వృధాగా ఉన్న సోలార్ విద్యుత్ పరికరాలను వాడుకలోకి తెచ్చే ప్రయత్నం కూడా చేస్తే ఎంతో కరెంటు వాడకానికి చేస్తున్న వృధా ఖర్చులు మిగులుతాయి.

**మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి వివరణ**


కొత్త ఎలక్ట్రానిక్ ఆటో కొత్త వదిలిపెట్టి పాత ఆటోకు అలవాటు పడి పాత ఆటో నడిపిస్తున్నారని సరైన సమయానికి కరెంటు చార్జ్ పెట్టక పాత ఆటో అలవాటు పడ్డారు తెలిపారు,

# సంగారెడ్డి ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణలో భారీ స్కామ్...?

## ◆ నాలా కాల్వపై నిర్మాణాలకు అనుమతి ఎలా? ◆ ప్రజల్లో ఆగ్రహం - కలెక్టర్ దృష్టి సారించాలి



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని అబ్కారి కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి - సర్వే నెంబర్ 374లో అసలు ఏం జరుగుతోంది? ఇదొక ప్రశ్నగా మారింది. ఈ స్థలం వాస్తవానికి నాలా, కల్వర్ట్‌కు అనుసంధానంగా ఉన్న ఖాళీ స్థలంగా ఉంది. గడచిన దశాబ్దాలుగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు లేవు. పూర్వం నుంచి మురుగు నీరు, వర్షపు నీరు చేరే ఈ స్థలంలో చెట్లు, పొదలు, నీటి నిల్వలే కనిపించే దృశ్యం. అలాంటి స్థలాన్ని 'ఇల్లు ఉన్నట్టుగా' చూపిస్తూ క్రమబద్ధీకరణ చేసుకున్న వ్యవహారం ఇప్పుడు పెద్ద దుమారమే రేపుతోంది.



**టాక్స్ రసీదు ఆధారంగా సొంత స్థలమా?**

పూర్తిగా ఖాళీగా ఉన్న ఆ స్థలంపై మున్సిపల్ కార్యాలయం నుండి హౌస్ టాక్స్ రసీదు పొందినట్లు తెలుస్తోంది. టాక్స్ రసీదును ఆధారంగా చూపిస్తూ ఒక ప్రైవేట్ వ్యక్తి ఆ స్థలాన్ని G.O. 59 ప్రకారం క్రమబద్ధీకరణ చేసుకున్నాడు. ఇక ఇప్పుడు ఆ వ్యక్తి రెండు రోజులుగా చెట్లు తొలగించి, కాలువ పూడిక తవ్వి, చదును చేసే పనులు ఊపందించాడు. ఇది సామాన్య సంఘటన కాదు. అధికారుల మౌనమే దీనికి పెద్ద ఆధారం అయిందన్నది స్థానికుల వాదన.

G.O. 59 ప్రయోజనం ఎవరికోసం?

G.O. 59 ప్రకారం, 2014 జూన్ 2వ తారీఖుకు పూర్వం ప్రభుత్వ భూముల్లో శాశ్వత నిర్మాణాలతో నివాసం ఉంటేనే ఆ నిర్మాణాలకే క్రమబద్ధీకరణ అవకాశం కలదు. కానీ సంగారెడ్డి పట్టణంలోని సర్వే నెంబర్ 374లో అలాంటి నిర్మాణాలు లేవన్నది స్పష్టమైంది. అయినా ఎలా క్రమబద్ధీకరణ జరిగిందనే విషయంపై ఇప్పుడు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**క్షేత్ర స్థాయిలో పరిశీలన లేకుండా క్రమబద్ధీకరణ?**

రెవిన్యూ అధికారులు సరైన స్థల పరిశీలన చేయకుండా దరఖాస్తులను ఆమోదించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయల నష్టం జరుగుతోందని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డిలో పదుల సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల్లో కేవలం మంజీరా నగర్‌కు చెందిన ఐదుగురికి మాత్రమే పత్రాలు ఇవ్వడం, అదే సమయంలో 374 సర్వే నెంబర్ స్థలాన్ని ఇలా క్రమబద్ధీకరించడం పలు రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో జరిగిందని వాదిస్తున్నారు.

**ప్రజల్లో ఆగ్రహం - కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే డిమాండ్**

ఈ వ్యవహారం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికులు, సామాజిక





కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. తప్పుడు సమాచారం ఆధారంగా ప్రభుత్వ ఖాళీ భూమిని క్రమబద్ధీకరించుకున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత రెవిన్యూ, మున్సిపల్ అధికారులపై విచారణ జరిపించాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి - అవి ఇలా కొందరి ముట్టేలా అనుమతించే అధికారుల తీరుపై ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారం నిజంగా విచారణకు తగినదే.

# రైల్వేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి: మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు



రామచంద్రపురం: మేజర్ న్యూస్ : రైల్వేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు అన్నారు. సోమవారం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని వెలిమెల, ఈదుల నాగులపల్లి రైల్వే గేట్ ను ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా జాతీయ రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈదుల నాగులపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.



తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ఎండిఏ సమస్యల పరిష్కారానికి త్వరలోనే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తానని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ సంగారెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు రాంబాబు గౌడ్, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు సరే... చర్యలేవి?

**- ప్రైవేట్ పాఠశాలలని నిబంధనలను ప్రకారమే నడుస్తున్నాయా?**

**- మీడియాకు సమాచారం ఇవ్వని ఎంఈఓ**

కొండాపూర్ మండల పరిధిలోని మండలం మల్కాపూర్ శివారులో సుమారు 10 ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ స్కూల్ నిర్వహించాలి. కానీ దానికి విరుద్ధంగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు కనీస వసతులు లేకుండా పిల్లలకు ఆడుకోవడానికి ఆటస్థలం లేకుండా స్కూలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు దుస్తులు , పుస్తకాలు స్కూల్లో అమ్మకూడదు. కానీ స్కూల్ యాజమాన్యాలు పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లి దండ్రులలో ఒత్తిడి తీసుకొని వచ్చి స్కూల్ లోనే అమ్ముతున్నారు. చేసేది ఏమి లేక తల్లి దండ్రులు వేలకు వేలు పెట్టి విక్రహిస్తున్నారు. స్కూల్ బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించి విద్యార్థులను స్కూలుకు తీసుకొని వస్తున్నారు. తరగతి గదిలో పరిమితికి మించి విద్యార్థులను కూర్చున్న పెడుతున్నారు. రంగురంగుల బ్రోచర్లు పంచుతూ ప్రచారం నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రుల దగర లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. సంబంధిత విద్యా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో వారియవేక్షణ చేయకపోవడం ప్రైవేట్ స్కూల యాజమాన్యాలు ఇష్టానుసారంగా స్కూలు నడిపిస్తున్నారు. సోమవారం మండల విద్యాధికారి ప్రైవేట్ స్కూల్లో తనిఖీలు నిర్వహించి మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. వివరణ కోరగా వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి స్కూల్లో తనిఖీ చేయడానికి వచ్చాను, అని తెలిపారు. నిబంధన ప్రకారం నడుస్తున్నాయా లేక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని అడగగా పూర్తి విచారణ చేపట్టి తెలియజేస్తానన్నారు. జిల్లాస్థాయి ఉన్నత అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరితో... నీలం భేటీ



పటాన్ చేరు మేజర్ న్యూస్ : నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన పశుసంవర్ధక ,మత్స్య, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి-నీ నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... బిసి వర్గానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేశారు. వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇచ్చినందుకు యావ బీసీ బిడ్డల తరఫున తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల బోకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం ఆర్ యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి



మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని బుదేరా గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించి ఏసీబీ మెదక్ రేంజ్ డిఎస్పి సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోయిల మండలానికి చెందిన ఓ వ్యక్తి మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో వాటర్ సర్వీసింగ్ సెంటర్,




ఓపెన్ ప్లాట్ కు కొత్త ఇంటి నెంబర్ కేటాయింపు కు అనుమతి కోసం బుదేరా గ్రామపంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి రూ. 8000 లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, ఫిర్యాదు దారుడి మధ్య ఒప్పందం కుదుర్చుకొని సోమవారం నాడు డబ్బులు ఇస్తానని ఒప్పుకున్నాడు. ఆ మేరకు సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి కి రూ. 8,000 లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితురాలు చేతివేళ్ళ రసాయన పరీక్షలో సానుకూల ఫలితం రావడంతో నిందితురాలు తన విధిని సక్రమంగా నిజాయితీగా నిర్వర్తించకుండా అనవసర ప్రయోజనం పొందారు. భద్రత కారణాలవల్ల ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచుతున్నామన్నారు. అందువలన మునిపల్లి మండలం బుదేరా గ్రామపంచాయతీ కార్యదర్శి, నిందితురాలు నాగలక్ష్మి ని అరెస్ట్ చేసి హైదరాబాద్లోని నాంపల్లి లో గల స్పెషల్ ఏసీబీ కేసుల కోర్టు విచారణ కోసం అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి సుదర్శన్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగినట్టు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వివరాలకు 1064 టోల్ ఫ్రీ నెంబర్, 9440446106 గల నంబర్లను బాధితులు సాంప్రదించవచ్చని సూచించారు. బాధితుల పేర్లను గోపెయంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలు ఏసీబీ ఇన్స్పెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు ఉన్నారు .